సాక్షి
గుంటూరు
ఆదివారం । 27 । అక్టోబర్ । 2024



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి గుంటూరు నవభారత్‌నగర్‌కు చెందిన టి.శారద, శ్రీనివాస్‌లు రూ.లక్ష అందించారు.



శాస్త్రీయ సంగీత మహోత్సవాలు

నగరంపాలెం: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని కళావేదికపై రెండు రోజులపాటు జరిగే వాగ్గేయకార శాస్త్రీయ సంగీత మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 43,094 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. దిగువకు 44,222 క్యూసెక్కులు వదులుతున్నారు.

న్యూస్‌రీల్

అమరేశ్వరుడి హుండీల ఆదాయం రూ.23.85 లక్షలు



అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. హుండీల లెక్కింపును దేవదాయశాఖ పెదకూరపాడు గ్రూపు దేవస్థానాల ఈవో సత్యనారాయణరెడ్డి సమక్షంలో దేవాలయంలో ఉన్న 12 హుండీలను తెరచి అందులో ఉన్న నగదును భక్తులచే లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. లెక్కింపు అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ దేవాలయంలో ఉన్న హుండీల ఆదాయం మొత్తం రూ.21,88,190, అన్నదాన మండపంలోని హుండీ ద్వారా రూ.1,96,861 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

నేటి నుంచి ఐదు జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకుడు బి.రాజబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ (అంకిరెడ్డిపాలెం), శ్రీ సోమేశ్వర ట్రేడింగ్ కంపెనీ (పుల్లడిగుంట), శ్రీ సాయి ట్రేడర్స్ (ప్రత్తిపాడు), శ్రీ విజయ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ (మేడికొండూరు), తాడికొండ పరిధిలోని శివసాయి టీఎంసీ (కోయవారిపాలెం) జిన్నింగ్ మిల్లులు నోటిఫై అయినట్లు పేర్కొన్నారు. ఆదివారం నుంచి పత్తి రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల (ఆర్‌ఎస్‌కే)లో తమ పేర్లు నమోదు చేయించుకుని దగ్గరలోని జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా రూ.7,521కు విక్రయించుకోవచ్చని సూచించారు. జిన్నింగ్ మిల్లు వద్దకు దళారులు వస్తే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మెడికల్ కళాశాలకు భౌతికకాయం దానం



తెనాలి: సీఐటీయూ గుంటూరు జిల్లా తెనాలి డివిజన్ కమిటీ నాయకుడు ఎస్.సుబ్రమ్మణ్యం సోదరి, అవివాహితురాలైన సిద్ధబత్తుని రమాదేవి (49) అనారోగ్యంతో శనివారం నాజరుపేటలో మృతి చెందారు. రమాదేవి కోరిక ప్రకారం ఆమె నేత్రాలను గుంటూరులోని డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ బ్యాంక్‌కు, ఆమె భౌతికకాయాన్ని మంగళగిరిలోని ఎన్నారై మెడికల్ కాలేజీకి దానం చేశారు. కళ్లు, ఆర్గాన్ డొనేషన్ ప్రమోషన్ సంస్థకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న నందూరి నారాయణ ఆయా సంస్థలకు సమాచారం పంపి, కార్యక్రమాన్ని పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు రమాదేవి కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి తెలియజేశారు.

లెటర్ రైటింగ్‌పై జాతీయ స్థాయి పోటీలు

నరసరావుపేటటౌన్: లెటర్ రైటింగ్‌పై జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి శనివారం తెలిపారు. 18 ఏళ్లలోపు వారికి, 18 ఏళ్లు పైబడిన వారికి విడివిడిగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మూడు విభాగాలుగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.25వేలు, తృతీయ రూ.10వేలు, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమ తి రూ.25వేలు, ద్వితీయ రూ.10వేలు, తృతీ య రూ.5వేలు విజేతలకు అందించనున్నారు.

తహసీల్దార్ కార్యాలయ సందర్శన



ప్రత్తిపాడు: ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ట్రైనీ ఐఏఎస్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ సందర్శించారు. శిక్షణలో భాగంగా కార్యాలయానికి వచ్చిన ఆయన అడంగల్, 1-బీ, సర్వే రికార్డులు, ఆర్‌వోఆర్, భూ సంబంధిత రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ శాఖ పనితీరు, సిబ్బంది విధులు తదితరాలను తహసీల్దార్ జి. కరుణకుమార్ వివరించారు. వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పరీక్షల కాలం..!

- టెన్త్, ఇంటర్‌కు షెడ్యూల్ విడుదల
- వచ్చే ఏడాది మార్చిలో పబ్లిక్ పరీక్షలు
- వచ్చే నెల 11 వరకు ఫీజు చెల్లింపు గడువు

గుంటూరు ఎడ్యుకేషన్ : వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు షెడ్యూలు విడుదలైంది. పరీక్ష ఫీజు చెల్లింపుతోపాటు విద్యార్థుల సమగ్ర వివరాలను నామినల్ రోల్స్ రూపంలో ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంది. విద్యాసంవత్సరం సగం పూర్తవడంతో పబ్లిక్ పరీక్షలపై దృష్టి సారించిన పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ బోర్డులు తగిన మార్గదర్శకాలతో కూడిన షెడ్యూల్ విడుదల చేశాయి. ఇంటర్మీడియట్ బోర్డు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేయగా, ఎస్సెస్సీ బోర్డు తాజాగా శుక్రవారం ప్రకటించింది. గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు తమ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. టెన్త్ విద్యార్థులు ఈ నెల 28వ తేదీ నుంచి ఫీజు చెల్లించాల్సి ఉంది.



పరీక్ష రాయడానికి వచ్చిన ఇంటర్ విద్యార్థులు (ఫైల్)

ఇంటర్‌లో సిద్ధమవుతున్న 62,557 మంది

గుంటూరు జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు 62,557 మంది విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. వీరిలో జూనియర్ 32,970, సీనియర్ ఇంటర్ విద్యార్థులు 29,587 మంది ఉన్నారు. నవంబర్ 11వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులు రూ.600 చెల్లించాలి. సీనియర్ సైన్స్ విద్యార్థులతోపాటు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్స్ కోసం అదనంగా రూ.275 చెల్లించాలి. రెగ్యులర్, ప్రైవేటు, గతంలో పరీక్షల్లో తప్పిన వారికి వేర్వేరుగా ఫీజులను ఖరారు చేశారు. నవంబర్ 11న గడువు ముగిసిన తరువాత.. 12 నుంచి 20వ తేదీ వరకు రూ.వెయ్యి అపరాధ రుసుంతో కలిపి పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. షెడ్యూల్‌ను బీఐఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ చూడొచ్చు.



తరగతి గదిలో పదో తరగతి విద్యార్థులు (ఫైల్)

టెన్త్ పరీక్షలకు 29,808 మంది

టెన్త్ పబ్లిక్ పరీక్షలకు గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుంచి 29,808 మంది విద్యార్థులు సిద్ధమవుతున్నారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125 చొప్పున పరీక్ష ఫీజును ఈ నెల 28 నుంచి నవంబర్ 11వ తేదీలోగా సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలి. పరీక్షల్లో తప్పిన విద్యార్థులు మూడు సబ్జెక్టులకు పైబడి రూ.125, ఆ లోపు అయితే రూ.110, ఒకేషనల్ వారు ఫీజుకు అదనంగా రూ.60 చెల్లించాలి. టెన్త్ పరీక్షలకు నిర్దేశిత వయసు కంటే తక్కువ ఉన్న విద్యార్థులు రూ.300 చెల్లించాలి. చెల్లించిన వారి నామినల్ రోల్స్‌తోపాటు సంబంధిత డాక్యుమెంట్లను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు నవంబర్ 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగానికి సమర్పించాలి. రూ.50 ఫైన్‌తో నవంబర్ 12 నుంచి 18 వరకు, రూ.200తో 19 – 25, రూ.500తో 26 – 30 వరకు అవకాశముంది. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా పాఠశాల లాగిన్ నుంచి పరీక్ష ఫీజులను చెల్లించాల్సి ఉంది. షెడ్యూల్‌ను కూడా ఇందులో చూడొచ్చు.

యువత తీరు బాధాకరం

- మత్తు పదార్థాలతో అనర్థాలు
- జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు, యువత చాలావరకు మత్తు పదార్థాలకు బానిసలు కావడం బాధాకరమని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యా భవన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు శాఖ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతరాన్ని మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. యూత్ రెడ్ క్రాస్ వింగ్స్ ఆధ్వర్యంలో కళాశాలల్లోని విద్యార్థులకు రక్తదానం, ప్రథమ చికిత్స, డిజాస్టర్ మేనేజ్మెంట్‌పై ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేలా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. చిన్న వయసులోనే మత్తుపదార్థాలకు బానిసలుగా మారి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. కరోనా సమయంలో గుంటూరు రెడ్ క్రాస్ వలంటీర్స్ సేవలు మరువలేనివని, సేవలను కొనసాగిస్తూ జాతీయస్థాయిలో అగ్రస్థానంలో ఉంచేందుకు రెడ్ క్రాస్ గౌరవాధ్యక్షురాలుగా తన సహాయ, సహకారాలను అందిస్తానని తెలిపారు. రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న వివిధ కళాశాలలు, పరిశ్రమల వారికి అవార్డులు అందజేశారు. వంద సార్లు రక్తదానం చేసిన ఉమామహేశ్వరరావుతోపాటు విజయవాడ వరదల్లో సేవలందించిన బెస్ట్ వలంటీర్ ఖాజా శ్రీహరి, ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసిన డాక్టర్ పావని ప్రియాంకను సత్కరించారు. మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పి. రామచంద్ర రాజు వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో కోశాధికారి ఎ. రవి శ్రీనివాస్, కార్యదర్శి రఘు స్వర్ణ, సభ్యులు మట్టుపల్లి మోహన్, థామస్ సెబాస్టియన్, డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కస్టడీకి బోరుగడ్డ అనిల్



బోరుగడ్డ అనిల్‌ను అరండల్‌పేట స్టేషన్‌కు తరలించిన పోలీసులు

లక్ష్మీపురం: బోరుగడ్డ అనిల్‌ను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు ఆదేశించింది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన బోరుగడ్డ అనిల్ గతంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు అనిల్‌ను కస్టడీకి ఇవ్వాలంటూ కోర్టును ఆశ్రయించడంతో మూడు రోజుల పాటు కస్టడీకి ఆదేశించింది. దీంతో శనివారం సాయంత్రం అనిల్‌ను రాజమండ్రి సబ్ జైలు నుంచి గుంటూరు అరండల్‌పేట పోలీసు స్టేషన్‌కు విచారణకు తీసుకు వచ్చారు. ముందుగా అనిల్‌కు గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో పరీక్షలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో విచారణ అధికారి సీఐ శ్రీనివాసరావు విచారించనున్నారు.

ముగిసిన యువజనోత్సవాలు



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన గుంటూరు హిందూ కళాశాలకు బహుమతి ప్రదానం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజులపాటు జరిగిన అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు ఫోక్, ట్రైబల్ డాన్స్‌లతో విద్యార్థులు అలరించారు. విచిత్ర వేషధారణలతో ఇచ్చిన ప్రదర్శనలు అభినందనలు అందుకున్నాయి. స్కిట్‌కు తగినట్టుగా వేషధారణ, హావభావాలు వహ్వా.. అనిపించేలా సాగాయి. పోటీలలో విద్యార్థుల ప్రదర్శన శెభాష్ అనిపించింది. పాఠ్యపుస్తకాలను వదిలి మూడు రోజులపాటు విద్యార్థులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. ప్రదర్శన చేసే వారిని ఉత్సాహపరిచేందుకు సహచర విద్యార్థులు చేసిన సందడి మరింత ఊపునిచ్చింది. రంగోలి, స్పాట్ ఫొటోగ్రఫీ, కార్ట్ బోనింగ్‌లలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చారు.

లక్ష్య సాధనతో కన్నవారిని గౌరవించాలి

జీవితంలో గెలుపోటములు సహజమని, సన్మార్గంలో లక్ష్యాన్ని సాధించి కన్నవారిని గౌరవించాలని సినీ నటుడు, బిగ్ బాస్ ఫేమ్ సయ్యద్ సోహెయిల్ ర్యాన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా సోహెయిల్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో మంచిని బతికించాలని కోరారు. అది విద్యార్థుల వల్లే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైనదని తెలిపారు. తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాలన్నారు. మరో ప్రత్యేక అతిథి బిగ్ బాస్ ఫేమ్ శ్రీసత్య మాట్లాడుతూ.. జీవితంలో చేదు అనుభవాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలన్నారు. వర్సిటీ ప్రతిష్టను, తల్లిదండ్రుల పేరును పెంచాలని సూచించారు. ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య కె. గంగాధర రావు మాట్లాడుతూ ఏటా ఉత్సవాలను మరింత విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువజనోత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఆచార్య పి.జాన్సన్, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య కె. వీరయ్య, ఆచార్య సీహెచ్ స్వరూపారాణి, ఆచార్య ఎన్‌వీ కృష్ణారావు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులు విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. ఉత్సవాలలో ఓవర్ ఆల్ చాంపియన్‌గా గుంటూరులోని హిందూ కళాశాల నిలిచింది. రన్నర్ స్థానాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సొంతం చేసుకుంది.



సందడి చేస్తున్న సోహెయిల్, శ్రీసత్య



పోటీలలో విద్యార్థుల ఉత్సాహం

సొంత వైద్యం ఎంతో చేటు

- వైద్యుల సలహాలు లేకుండానే ఔషధాల వినియోగం
- కరోనా తరువాత మారిన సామాన్యుల ధోరణి
- విశ్రాంతి తీసుకుంటే చిన్న రోగాలు త్వరగా నయం
- ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణాల్లో విక్రయాలు

గుంటూరు మెడికల్ : గుంటూరు శ్రీనగర్‌కు చెందిన లక్ష్మయ్య ఆటో డ్రైవర్. తరచూ తల, మోకాలి నొప్పులు వస్తూ ఉండటంతో మందుల షాపునకు వెళ్లి ఔషధాలు మింగుతున్నాడు. దీర్ఘకాలంగా వైద్యుల సలహాలు లేకుండా ఇలా వాడటం వల్ల కిడ్నీలు దెబ్బతిని ఆస్పత్రి పాలయ్యాడు.

గురజాలకు చెందిన జానకి పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. అప్పుడప్పుడు జ్వరం, వాంతులు, కొద్దిపాటి ఒళ్లు, కాళ్ల నొప్పులు వచ్చేవి. ఇంటికి సమీపంలోని మందుల షాపులో యాంటీ బయాటిక్స్ మందులు కొనుక్కుని మింగుతోంది. దీర్ఘకాలికంగా ఇలా వాడటం వల్ల ఆరోగ్యం విషమించి గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వారం రోజులు ఐసీయూలో చికిత్స పొందితే ప్రాణాపాయ స్థితి నుండి బయట పడింది.

అనర్హులతో మందుల విక్రయాలు....

జబ్బు తగ్గాలంటే వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని వారి సలహా మేరకు మందులు వాడాలి. కరోనా నాటి నుంచి ప్రజలు మెడికల్ షాపులనే ఆశ్రయిస్తున్నారు. చాలా షాపుల్లో అర్హత కలిగిన ఫార్మాసిస్టులు లేరు. తెలిసీతెలియని పరిజ్ఞానంతో వారు అడ్డగోలుగా మందులు ఇస్తున్నారు. కొన్నిసార్లు వారిచ్చిన డోసు అధికం కావడం, మరికొందరికి ఆ మందులు పడకపోవడం, వంటి కారణాలతో అనారోగ్యం పెరుగుతోంది. గుంటూరు జిల్లాలో 2,200, పల్నాడు జిల్లాలో 1,200 మెడికల్ షాపులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 1,800కు పైగా హోల్‌సేల్ దుకాణాలు ఉన్నాయి. కరోనా సమయంలో లూజు కౌంటర్ విక్రయాలు ఎక్కువ జరిగాయి. ఇప్పటికే ఇదే తరహాలో విక్రయాలు కొనసాగుతున్నాయి. కొన్ని మందులను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా రోగికి ఇవ్వకూడదు. కానీ చాలా మెడికల్ షాపుల్లో ఇవేమీ పట్టించుకోవడం లేదు. కనీసం ఫార్మాసిస్టు లేకుండానే నేరుగా మందులు విక్రయిస్తున్నారు.



ఆస్పత్రి ఖర్చు భరించలేకే....

ప్రస్తుత పరిస్థితుల్లో ఒంట్లో ఏదైనా నలత ఏర్పడితే ఆ వ్యాధి కంటే దాని కయ్యే ఖర్చుకే రోగి భయపడుతున్నాడు. వ్యాధి లక్షణాలను బట్టి మందులు ఇచ్చే వైద్యుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశాకే చికిత్స కొనసాగుతోంది. సాధారణ జలుబు, దగ్గు, జ్వరంతో వెళ్లినా ఇదే పరిస్థితి నెలకొంది. కొంతమంది వైద్యుల ఓపీ ఫీజులే రూ.1000 నుంచి రూ. 1200 వరకు ఉంటున్నాయి. దీనికితోడు వైద్యుడు రాసే వివిధ పరీక్షలు చేయించుకుంటే ఖర్చు దాదాపు రూ. 5 వేల నుంచి రూ. పది వేల వరకు అవుతోంది. దీన్ని సాధారణ ప్రజలు భరించలేకే వైద్యుడి కంటే నేరుగా మందుల షాపులకు వెళుతున్నారు.

యాంటీ బయాటిక్స్‌తో నష్టం

సాధారణ జలుబు, దగ్గు, జ్వరం, నొప్పుల వరకు ఇలా మందులు ఇచ్చినా ఏమో అనుకోవచ్చు గానీ... కొన్నిసార్లు యాంటీ బయాటిక్స్, తీవ్రమైన స్టెరాయిడ్స్, నొప్పుల మాత్రలు రోగులకు విక్రయిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో మత్తు కలిగించే మందులు, ఇంజెక్షన్లు కూడా వాటికి బానిసైన వారికి విక్రయిస్తున్నారు. దగ్గు సిరప్‌ను అధిక శాతం విక్రయించే దుకాణాలు సైతం నగరంలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మందుల షాపుల్లో పరిస్థితి చెప్పనవసరం లేదు. అధిక ధరలకు ఇలాంటివి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీర్ఘకాలిక జబ్బులున్నవారు మెడికల్ షాపులనే ఆశ్రయిస్తున్నారు. లైంగిక ఉత్ప్రేరకాలు అతిగా వాడితే గుండె, కిడ్నీలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్ వాడితే కడుపులో పుండ్లు, కాలేయ, కిడ్నీ సమస్యలకు ఆస్కారం ఉంది. పీరియడ్స్ విషయంలో మందులు సైతం వైద్యుల సూచన లేకుండా వాడకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే చర్యలు



వైద్యుల సూచన మేరకే ప్రతి ఒక్కరూ మందులు విక్రయించాలి. నేరుగా మందులు వాడితే కొన్నిసార్లు ప్రాణం మీదకు వచ్చే అవకాశం ఉంది. షాపుల వారు సైతం వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం నేరం. దుకాణాలలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం. ప్రతి దుకాణదారుడు విక్రయాల బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి. ఏ మందును ఎవరికి విక్రయించారో బిల్లు బుక్‌లో లేదా ఆన్‌లైన్‌లో చూపించాలి.

– డి.లక్ష్మణ్, అసిస్టెంట్ డైరెక్టర్, ఔషధ నియంత్రణ – పరిపాలన శాఖ కార్యాలయం, గుంటూరు

నొప్పుల మాత్రలతో కిడ్నీలకు ప్రమాదం



వైద్యుల సలహాలు లేకుండా రోగులు సొంతంగా రోజూ నొప్పుల మాత్రలు, స్టెరాయిడ్స్ కొని వాడితే ఇబ్బందులు తప్పవు. కడుపులో అల్సర్లు ఏర్పడమే కాకుండా కిడ్నీలు కూడా ఫెయిలవుతాయి. ప్రతి మందుకూ సైడ్ ఎఫెక్ట్ ఉంటుంది. ఏ మందు ఎవరికి పనిచేస్తుందో వైద్యులకు మాత్రమే తెలుస్తుంది.

– డాక్టర్ చింతా రామకృష్ణ, నెఫ్రాలజిస్టు, గుంటూరు

త్వరలో క్రీడా పాలసీల ప్రకటన

శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న రవినాయుడు, మాణిక్యాలరావు

తెనాలి: క్రీడాకారుల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని, వారికి ప్రయోజనకరంగా ఉండేలా త్వరలో పాలసీలను కూడా ప్రకటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు చెప్పారు. స్థానిక మున్సిపల్ స్టేడియం మైదానంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర జిల్లాల అండర్–14 బాలుర, బాలికల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌ను శనివారం రవినాయుడు, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (లిడ్‌కాప్) చైర్మన్ మాణిక్యాలరావు కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. తొలుత 13 ఉమ్మడి జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేశారు. సభలో రవినాయుడు మాట్లాడుతూ.. క్రీడాకారులకు సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. లిడ్‌కాప్ చైర్మన్ పి.మాణిక్యాలరావు మాట్లాడుతూ.. క్రీడారంగం విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. డీవైఈవో శాంతకుమారి, డీఎస్డీఓ నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంఈవో లక్ష్మీనారాయణ, పోటీల నిర్వాహకులు కరీముల్లా, అబ్జర్వర్ శివప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రణీత్ పాల్గొన్నారు. బి.వెంకటేశ్వరరావు, కె.నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు కిశోర్, నాగేశ్వరరావు, రవిరాజు, ఏఎంజీ రాజు పర్యవేక్షించారు.

వాణిజ్యం
నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 2,000 గరిష్ఠం : రూ. 2,700

మోడల్ ధర రూ. 2,400

ఆకట్టుకున్న ఓపెన్ హౌస్



నగరంపాలెం: స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా ఏఆర్, స్థానిక, ట్రాఫిక్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఆర్ఐలు హరిరెడ్డి, శివరామకృష్ణలు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ అందించే సేవలు, విధుల్లో భాగంగా ఉపయోగించే వివిధ రకాల తుపాకులపై అవగాహన కల్పించామని అన్నారు. ఆయుధాలు, ఎల్‌హెచ్‌ఎంఎస్, డాగ్ స్క్వాడ్, వజ్రా వాహనం, వైర్‌లెస్ సెట్ (కమ్యూనికేషన్), క్లూస్ బృందం, వేలిముద్రల విభాగం, ట్రాఫిక్ పోలీస్ తదితర వాటిపై విద్యార్థులకు వివరించారు. ఏయే నేరాల్లో వాటిని ఉపయోగిస్తారనేది తెలియజేశారు. అనంతరం నిర్వహించిన డాగ్ స్క్వాడ్ విన్యాసాలు విద్యార్థులను అలరించాయి. పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలి



ఆర్జేడీ కళావతికి వినతి పత్రం సమర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాంబశివపేటలోని కళాశాల విద్య ఆర్జేడీ కార్యాలయంలో ఆర్జేడీ కళావతిని కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. డిగ్రీ విద్యా విధానంలో తీసుకువచ్చిన మార్పులతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల నాసర్ జీ, యశ్వంత్, సాయి, అమర్‌నాథ్, డేవిడ్, సాగర్ పాల్గొన్నారు.

ముగిసిన నాటిక పోటీలు



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎఫ్‌డీసీ మేనేజర్ శ్రీనివాసనాయక్

నగరంపాలెం: స్థానిక మార్కెట్ కూడలిలోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అల్లు రామలింగయ్య నాటక కళా పరిషత్- వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఆహ్వాన నాటిక పోటీలు శనివారం ముగిశాయి. తొలుత ఎఫ్‌డీసీ మేనేజర్ శ్రీనివాసనాయక్, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, వైద్యుడు ఉమాశంకర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉషోదయ కళానికేతన్ (కాట్రపాడు) ఆధ్వర్యంలో చెరుకూరి సాంబశివరావు రచన, దర్శకత్వం వహించిన కిడ్నాప్ నాటిక ప్రదర్శితమైంది. అనంతరం నటీనట సంక్షేమ సమాఖ్య (పాలకొల్లు) ఆధ్వర్యంలో తాళాబత్తుల వెంకటేశ్వరరావు రచించిన అన్యూహం నాటికను ప్రదర్శించారు. ఆయా నాటికల్లో పాత్రధారుల సన్నివేశాలు సభికులను అలరించాయి. ప్రముఖ సినీ దర్శకులు రామ్ భీమన, పెండెం లక్ష్మీనారాయణ, నటుడు అంబటి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పి.శివప్రసాద్, ఉపాధ్యక్షుడు ఆర్.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లాల్‌వజీర్, కార్యదర్శి దళవాయి సుబ్రమణ్యం, కోశాధికారి తట్టల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి రుణాలలో జీఎంసీకి జాతీయ అవార్డు

నెహ్రూనగర్: కేంద్ర ప్రభుత్వ పీఎం స్వనిధి (ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి) ద్వారా రుణాలు అందించినందుకు జాతీయ స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థకు అవార్డు దక్కింది. జీఎంసీ పరిధిలో 24,197 అప్లికేషన్‌లకుగాను బ్యాంక్‌ల ద్వారా 21,594 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందించారు. తద్వారా కార్పొరేషన్‌లకు సంబంధించి జీఎంసీ తొలి స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన మెప్మా సిబ్బందికి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ నెల 29న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే అభినందన కార్యక్రమంలో ఈ అవార్డ్ ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు.

ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల

నెహ్రూనగర్: గుంటూరు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ లిస్టు శనివారం విడుదలైంది. పబ్లిక్ హెల్త్ వర్కర్, స్వీపర్, గ్యాంగ్ మజ్దూర్, డ్రెయిన్ క్లీనర్, కళాసీ, పోల్టైన్ సర్వెంట్ వంటి 20 పోస్టుల భర్తీకి సంబంధించి ఆగస్టు 6 నుంచి 13వ తేదీ వరకు సామర్థ్య పరీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ లిస్టును గుంటూరు ఏపీ.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ మేరకు జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

లలిత హాస్పిటల్స్‌కు డైమండ్ అవార్డు



గుంటూరు మెడికల్: వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్‌లో గుంటూరుకు చెందిన లలిత సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్స్ వరుసగా నాలుగో ఏడాది డైమండ్ అవార్డును సాధించింది. ఈ విషయాన్ని శనివారం హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పమిడిముక్కల విజయ మీడియాకు వెల్లడించారు. అంకితీడు స్ట్రోక్ యూనిట్ ద్వారా పక్షవాతం రోగులకు ఉత్తమ చికిత్స అందించడంలో ప్రతిష్ఠాత్మక అవార్డును వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ అందజేసినట్లు లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.వి. రాఘవ శర్మ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కొన్ని స్ట్రోక్ కేంద్రాల్లో తమ కేంద్రం ఒకటన్నారు. డాక్టర్ విజయ అబుదాబిలోని క్లీవ్యాండ్ క్లినిక్‌ను సందర్శించి, అక్కడి న్యూరో సైంటిస్టులతో అత్యాధునిక సాంకేతికత గురించి చర్చించారు. అక్టోబర్ 23 నుంచి 26వ తేదీ వరకు అబుదాబీలో జరిగిన 16వ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్ 2024లో ఆమె పాల్గొన్నారు. రికరెంట్ బ్రెయిన్ స్ట్రోక్‌లకు గల కారణాలపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పరిశోధనలో 25శాతం మందికి రెండవ లేదా మూడవ సారి పక్షవాతం సంభవిస్తున్నట్లు గమనించారు. దీనికి ప్రధాన కారణం జీవితాంతం తీసుకోవాల్సిన యాంటి ప్లేట్‌లెట్ ఔషధాలను మానివేయడమే అని డాక్టర్ విజయ తెలిపారు. ధూమపానం, మద్యం మానలేకపోవడం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించక పోవడం మూడవ ప్రధాన కారణమని పేర్కొన్నారు.

ముగిసిన ఎన్ఐఆర్ఎఫ్ నిపుణుల కమిటీ పర్యటన



కమిటీ సభ్యులతో వీసీ కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ జి.సింహాచలం తదితరులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఐఆర్ఎఫ్ నిపుణుల కమిటీ పర్యటన శనివారంతో ముగిసింది. కమిటీ సభ్యులు ఐక్యూఏసీ, లైబ్రరీ, హెర్బల్ గార్డెన్, బొటానికల్ గార్డెన్, ఇంక్యుబేషన్ సెంటర్, వెజిటేబుల్ గార్డెన్‌లను సందర్శించారు. లైబ్రరీలో ఆన్‌లైన్ జర్నల్స్ పరిశోధకులకు ఏ విధంగా అనుమతి ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఐక్యూఏసీ, నాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పొందేందుకు ఇచ్చిన నివేదికలను పరిశీలించారు. వాటి ఆధారంగా వర్సిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన ప్రాజెక్టులు పొందాలని, ఆ అవకాశాలు రెట్టింపు చేసుకోవాలన్నారు. అధ్యాపకులు పరిశోధకులతో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల వైపు విద్యార్థులను నడిపేలా దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను ఎప్పటికప్పుడు వివరించాలని పేర్కొన్నారు. అనంతరం ఏఎన్‌యూ వీసీ ఆచార్య కె. గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ సత్య, ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ గోపీకృష్ణ , డాక్టర్ చంద్రమౌళి, ర్యాంకుల విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ పి.రవి తదితరులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు.

దిగుబడులు పెంపునకు సమష్టి కృషి



మాట్లాడుతున్న డాక్టర్ శివన్నారాయణ

గుంటూరు రూరల్: లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్ర పోషక యాజమాన్యం 15 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ తరగతులు శనివారం కొనసాగాయి. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ ఎం. శివన్నారాయణ మాట్లాడుతూ.. తరగతుల్లో పాల్గొన్న ప్రతి పీఏసీఎస్ సంఘం ప్రతినిధి రైతులకు దిగుబడులను పెంచే అంశాలను తెలుసుకోవాలన్నారు. మేలైన దిగుబడులను ప్రతి పంటలో పొందేలా తోడ్పడాలని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎస్‌వీపీఎస్ దుర్గాప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రవీంద్రరెడ్డి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. వెంకటరాములు, ప్రాథమిక సహకార సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ సందర్శన కార్యక్రమం

గుంటూరు రూరల్: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం నందు శనివారం అక్టోబర్ నెల శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. లాంఫాం ఏడీఆర్ డాక్టర్ ఎస్‌వీపీఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎస్ శివన్నారాయణ, డీఏవోలు నున్న వెంకటేశ్వర్లు, మురళిలు పలు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏడీఏలు, డీఆర్‌సీ సిబ్బంది, శాస్త్రవేత్తలు, డాట్ సెంటర్, కేవీకే శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 5న హైందవ ధర్మ శంఖారావం

తాళ్ళాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివస్వామి



తాళ్ళాయపాలెం(తాడికొండ): విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వచ్చే జనవరి 5వ తేదీన హైందవ ధర్మ శంఖారావం నిర్వహించనున్నట్లు తాళ్ళాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివస్వామి వెల్లడించారు. శనివారం తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం శైవక్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో చైతన్యం పెంచుతూ ప్రథమంగా విజయవాడ కేంద్రంగా ఈ శంఖారావం నిర్వహించడం హర్షణీయమన్నారు. దేశ వ్యాప్తంగా దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలను విముక్తి కలుగజేసి ఇతర మతాల తరహాలో స్వేచ్ఛగా కార్యకలాపాలు సాగాలని చెప్పడమేనన్నారు. విశ్వ జన పరిరక్షణ వేదిక, సాధు పరివార్, హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మత, పీఠ, ఆశ్రమాల సమావేశాన్ని శైవ క్షేత్రం వేదికగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశ్వజన పరిరక్షణ వేదిక రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఆత్మానంద భారతీ, విశ్వస్వామి, అష్టాజియర్ స్వామి, రాధా మనోహర్ దాస్ స్వామి, సాధుపరివార్ అధ్యక్షులు శ్రీనివాసానందస్వామి, చాముండేశ్వరి మహర్షి, దండిస్వామి, భవానీ స్వామి, నిరంజన్ దాస్ స్వామి తదితరులు పాల్గొని.. ఒకే నినాదం ఒకే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీలో ఉన్న ప్రతి గ్రామం, జిల్లాలో సమావేశాలు ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రజలతో హైందవ ధర్మ శంఖారావాన్ని నిర్వహిస్తామని చెప్పారు.

ఏసీఏ అండర్-19 రెండో మ్యాచ్ ప్రారంభం

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఏసీఏ అండర్-19 రాష్ట్ర జట్టు ఎంపిక మ్యాచ్‌ల్లో భాగంగా శనివారం గ్రూప్-ఏ, గ్రూప్-సి జట్ల మధ్య రెండవ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గ్రూప్-ఏ జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 59.5 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని జి.వి.చరణ్‌జిత్ 48, పరమ్‌వీర్‌సింగ్ 48, జి.ఈశ్వర్ రిత్విక్ 46 పరుగులు సాధించారు. గ్రూప్-సి బౌలర్ ఎస్.భార్గమహేష్ 15.5 ఓవర్లు వేసి 50 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గ్రూప్-సి జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టానికి 88 పరుగులు సాధించింది. జట్టులోని బి.మధుసూధన్ 43 పరుగులు సాధించాడు. గ్రూప్-ఏ బౌలర్ ఎస్.రాజేష్‌కు 2 వికెట్లు లభించాయి. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
9-35. కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు,
విజయవాడ-520007. మొబైల్ నెం.9831200669.
ఇ-మెయిల్ : cs6332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/W9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible] ... "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏముున్నదో అదే పద్ధతిపై" ... [illegible]

1) రుణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి మేదరమెట్ల సుభద్రదేవి, భర్త : బాలస్వామి, (ఖాతా నెం.423800990000243, 423800JH00001747, 423800NC00001146),
8-10-41, 1వ లేన్, నెహ్రూనగర్, గుంటూరు-522001. బ్రాంచ్ :గుంటూరు-అరండల్‌పేట (423800)
డిమాండ్ నోటీసు తేది: 29.04.2021 ప్రకారం తేది.30-09-2024 నాటికి బకాయి రూ.41,60,969.56 పై ... మరియు తేది.01-10-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు ... భౌతికస్వాధీనతా తేది: 05.10.2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 13-11-2024, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-
ఇ-వేలం తేది, సమయం 13-11-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు	

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎండి)
దస్తావేజు నెం.4563/1981 ప్రకారం శ్రీమతి మేదరమెట్ల సుభద్రదేవి గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు సిటీ, ... 1 లేన్, నెహ్రూనగర్ ... వార్డు నెం.5 లో, బ్లాకు నెం.1, టి.యస్.నెం.24, అసెస్‌మెంట్ నెం.16161, డోర్ నెం.8-10-41 లో గల 412.50 చ.గ.లు విస్తీర్ణం గల ఆస్తి ... [illegible]	రూ. 57.00 లక్షలు	రూ. 5.70 లక్షలు

2) రుణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్ రెడ్డి, ఖాతా నెం.423800NC00001757
డి.నెం.11-7, ... గుంటూరు-522005. బ్రాంచ్ :గుంటూరు-అరండల్‌పేట (423800)
డిమాండ్ నోటీసు తేది: 22.10.2021 ప్రకారం తేది.30-09-2024 నాటికి బకాయి రూ.33,09,402.24 పై ... మరియు తేది.01-10-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు ... భౌతికస్వాధీనతా తేది: 17.03.2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 13-11-2024, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-
ఇ-వేలం తేది, సమయం 13-11-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు	

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎండి)
తేది.30-11-2017 నాటి దస్తావేజు నెం.7181/2017 ప్రకారం శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్‌రెడ్డి గారి పేరున గల ఆస్తి: షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, ... సర్వే నెం.799 లో ఎ.6.34 సెంట్లు భూమిలో 866.24 చ.గ.లు విస్తీర్ణం ... షెడ్యూలు-బి: ... 1030 చ.అడుగులు ... ఫ్లాటు నెం.303 ఆస్తి ... ఫ్లాటు నెం.304 ... [illegible]	రూ. 24.00 లక్షలు	రూ. 2.40 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడుతాయి.
3) [illegible]
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in & www.pnbindia.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.13-11-2024, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించబడును.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది: 24.10.2024, ప్రదేశం: విజయవాడ | సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILE

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్‌చే స్త్రీ/పు॥లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1బ్రాడీపేట గుంటూరు ✆ 9297309612, 9347807270

EDUCATION

■ Direct 10th 1 సం॥లో Inter (All Groups) BA, B.Com, B.Sc, BBA, BCA, MBA, B.Tech, M.Tech. సంప్ర: M.S.M. College, Gorantla, Guntur. 7386706839

■ APOSS ద్వారా డైరెక్ట్ - 10th / ఒకే సం॥లో ఇంటర్, దూరవిద్య ద్వారా BA/ B.Com, B.Sc/ M.A/ M.Sc/ MBA/ MCA. శ్రీ వర్షిని, 2/8, బ్రాడీపేట, గుంటూరు-2 ✆ 9440214612/ 9553534072/ 9652146801

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION

■ ఓపెన్ BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర: శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు 7396755801

SPOKEN ENGLISH

■ స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35 రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్ తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. బిళ్ళా అశోక్ కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట,గుంటూరు Cell: 7780618307, 9440181403

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే నం. JUNNUS ఏజెన్సీ, మేము మీరు కోరుకున్నా ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీ బడ్జెట్లో 2 రోజుల్లో చూపిస్తాం. నం॥ 9701078858

COMMERCIAL SHOP FOR SALE

■ గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ఎదురు 950 Sft కలిగిన కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సంప్ర: 98859 59888

FLAT FOR SALE

■ తెనాలి చెంచుపేట స్వాతిటవర్స్ 2వ ఫ్లోర్ లో 2BHK ఫ్లాట్ నెం:202 ఉత్తర ఫేసింగ్ & ఐతానగర్ లింగారావు సెంటర్ 5వ ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ నెం: 501 అన్ని వసతులతో అమ్మకం. బ్యాంక్‌లోన్ వస్తుంది. ✆ 9246520636 / 9704596230

■ గుంటూరు మున్సిపాలిటీ పరిధిలో అంకిరెడ్డిపాలెం హైవే మెయిన్ రోడ్ ఎదురు సాయి అమృత టౌన్‌షిప్ లో గ్రౌండ్‌ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ 3BHK ఫ్లాట్ 1527 SFT రెండు కార్ పార్కింగ్‌తో ✆ 98497 19999

■ పర్ణిక నివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేట్ దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. ఫోన్ : 98481 10543, 88855 66086

■ తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు USD:135 చ॥గ॥ ✆ 92464 95388

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీ టు ఆక్యుపై. 7989456509, 9542757575

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీ టు ఆక్యుపై. 7989456509, 9542757575

HOUSE FOR SALE

■ విజయవాడలో & రాజధానిలో క్రొత్త బిల్డింగ్స్, అపార్ట్ మెంట్స్ , స్థలాలు & నున్నలో మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో,లక్షన్నర అద్దె వచ్చే 25సెంట్ల గెస్ట్ హౌస్‌లు అమ్మకం. ✆ 9346207177

LAND FOR SALE

■ అమరావతి, రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు రహదారికి సమీపంలో డొంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: 99592 43663

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ అమరావతి రాజధాని దగ్గరలోని తాడికొండ, పొన్నెకల్లులో అతి తక్కువ ధరలలో Open Plots అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆ 9885051911

■ గుంటూరు గోరంట్ల లాంఫామ్ ఎదురు అంజలి 3వ లే అవుట్‌లో ప్లాట్ నెం-420 అమ్మబడును. గుంటూరు జన చైతన్య వెంచర్‌లో, సీడ్ క్యాపిటల్‌లో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9866410052.

TOLET

■ తెనాలి మారీసుపేట ఎరువుల కొట్టు బజార్ అలీ బ్యాటరీ షాపు ఎదురుగా నూతనంగా నిర్మించిన 1700 Sft, 1st ఫ్లోర్, గ్రౌండ్‌ఫ్లోర్ కార్నర్ షాపులు-2 అద్దెకు ఇవ్వబడును. 9491561890

■ అరండల్‌పేట 11/1 డో 6-11-42 నందు 1st ఫ్లోరు ఆఫీసు పర్పస్‌కు రెంట్‌కు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 7396887273, 9492716403

TO-LET COMMERCIAL

■ తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 Sft ఫ్లోర్ వైజుగా / మొత్తంగా లీజుకు / అమ్మకం & 790 గ॥లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ఫోన్ : 80880 28917

TOLET / LEASE

■ గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ ఫస్ట్ ఫ్లోర్ 1600 చ॥అ॥ గల RCC బిల్డింగ్ హాస్టల్స్/ ఆఫీసులకు/ కమర్షియల్‌కు అనువైనది అద్దెకి ఇవ్వబడును. Cont: 7032137583

SERVICES

PEST CONTROL

■ Best Pest Control Solutions. చెదల నివారణ ✆ 8121699919

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

VASTHU

■ మీ ఇల్లు చూసి అంత కొంచి వాస్తు మార్పులు చెప్పబడును. కొత్త ఇంటి ప్లానులు 100% గ్యారంటీ ఇవ్వబడును. మీఇల్లుపూర్తియ్యే వరకు అందుబాటులో ఉండగలము. గౌరు వాస్తు యం. మస్తాన్‌య్య ✆ 9640964570

WANTED

■ ప్రముఖ కేబుల్ సంస్థ నందు నెల్లూరు RN పేట, కావూరు, బుచ్చి, అరవిందనగర్ ఫీల్డ్ వర్క్స్ చేయుటకు వర్కర్స్ కావలెను. Male, Q:10th,ITI, ఇంటర్, Sal: 12000/- to 15000/- Ph: 9494829191, 9115456456

■ లేడీస్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్లుగా పనిచేయుటకు లేడీస్ స్త్రీలు మాత్రమే కావలెను.జీతము: 10000-12000 వరకు ఇవ్వబడును. వయస్సు: 35+Retired. Qul: Any Degree. ఉచిత భోజనం & వసతి ఇవ్వ బడును. పనిచేయు స్థలం : రెడ్ల బాలికల వసతిగృహము, స్తంభాలగరువు, నర్సిరెడ్డి పాలెం,గుంటూరు-6 ✆ 9490960176

■ అమరావతి రోడ్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. సంప్ర: 94932 41199

■ సైట్ సూపర్వైజర్లు కావలెను.బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ నందు అనుభవం ఉండవలెను. మ్యారేజ్ అయి ఉండవలెను. విద్యా అర్హతలు: బిటెక్ సివిల్ చేసి ఉండవలెను. జీతము: 15000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. పనిచేయు స్థలము: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429

■ వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్ని రకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9396991579

■ గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెట్ టీమ్‌ను లీడ్ చేయుటకు MBA/ MCA/ B.Tech అర్హత గలవారు, కంప్యూటర్ ఆపరేటర్ మరియు లేడీ టెలీకాలర్ వెంటనే కావలెను. Cont: 6300313919, 9948139660

■ గర్ల్స్ హాస్టల్ ఇన్‌చార్జీలు మరియు వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 12000/- వరకు ఇవ్వబడును. వయస్సు: 20+ ఇన్‌చార్జీలు: (Degree Qualification) మరియు వార్డెన్స్ (SSC Qualification) కలిగి ఉండాలి. ఉచిత భోజనం మరియు వసతి ఇవ్వబడును. పనిచేయు స్థలం: గుంటూరు. Master Minds. Contact: 91000 24059

■ గుంటూరు సిటీ లిమిట్స్‌లో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, ఫ్లాట్ అమ్మదలచిన, కొనదలచినవారు సంప్రదించగలరు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. స్కంద మాత ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. 98850 43899

■ గుంటూరు సీతానగర్ షాపు నందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్‌గర్ల్స్, డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: 9989968087

■ Wanted Drivers & Any Para mediacal Staff ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు కావలెను. సంప్ర: 9346370090, 9849064349

■ గుంటూరు కొత్తపేట ప్రముఖ హాస్పిటల్ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన యువతీయువకులు కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 91434 66999

■ Wanted Full Time & Part Time Mother Teachers Helping Teacher & Care Takers Tiny Tots School 4th Line, Garden Guntur. 9491475531, 9676855679

■ Teachers for Primary & Eng. Subject (4th Class-10th Class) Sal.Based On Market Standards. Nirmala Convent, A.T. Agraharam, Guntur. 89774 60480

■ Marketing Exe. (M) Full Time / Part Time Q: Degree. Good Communication Skill & Computer Knowledge. Cont: 80994 21176

■ గుంటూరులో పనిచేయుటకు ఆటోడ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఏరియా వారీగా కమిషన్ బేసిక్‌పై లైన్ సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. TVS XL వున్న వారికి ప్రాధాన్యత. 8142099909, 9032280008

■ ఆయిల్ షాప్‌లో పనిచేయుటకు గుమస్తాలు మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 7842345687, 8712346578

■ ప్రముఖ నిధి బ్యాంకు నందు పని చేయుటకు సేల్స్ మేనేజర్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : Rs.18,000/- నుండి 28,000/- వరకు + ఇన్సెంటివ్స్. సెల్ : 83282 81861.

■ తెనాలిలో MS Office, Excelలో అనుభవం ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ: 10-15వేలు ఐతానగర్, తెనాలి. లోకల్ వారికి ప్రాధాన్యం. 9490157852, 7815829957

■ Wanted Girls aged 18-24 years to work as sales girls in a Jewellery Showroom, fruit market, Lalapet, Guntur ✆ 9700311201

■ Paparao High School, K. Uppalapadu, Prakasam Wanted Qualified Teachers for High School Social, Hindi, Telugu, Primary (Female - All Subjects) & Lady Wardens Free Boarding & Lodging. Salary Negotiable. Contact : ✆ 70193 28579

■ Wanted Experienced Female Tele Caller work from Home for Loans, Sal+Incentives. Contact Cell: 90301 00111.

■ విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త: గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్, 50సం॥పై వయస్సు వారు & డిగ్రీ పూర్తి చేసిన గర్ల్స్ 23-28 వయస్సు గల టెలికాలర్స్ కావలెను ✆ 8989909698

■ మెళ్ళక్ష కన్సల్టెన్సీ: గుంటూరు సిటీలోని హాస్పిటల్‌లో స్టాఫ్ కావలెను.1)డాక్టర్స్ 2)స్టాఫ్‌నర్స్ 3)మార్కెటింగ్ మేనేజర్స్ 4)సేల్స్ మేనేజర్స్ 5)టెలికాలర్స్ 6)సానిటరీవర్కర్స్7) సెక్యూరిటీగార్డ్స్8)డ్రైవర్స్ కావలెను.మంచిజీతం.సంప్ర ✆ 8019343834

■ డ్రైవర్స్ కావలెను. (Day మరియు Night షిఫ్ట్స్) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయు స్థలం గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ : ✆ 92487 22282

■ రేపల్లె దగ్గరున్న భారత పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. చదువు వయస్సు అనుభవం ఇంత కావాలని నిబంధన లేదు మంచి జీతం+ వసతి+ శిక్షణ ఇవ్వబడును. ముందుగా వచ్చిన వారికి మరియు స్త్రీలకు ప్రాధాన్యత. ✆ 92461 64672

■ గుంటూరు కొత్తపేట శ్రీ చక్ర మెడికల్ షాపు నందు కంప్యూటర్ బిల్లింగ్ నందు పని చేయుటకు అనుభవం గల లేడీస్ స్టాఫ్ కావలెను. ✆ 8464836686, 9398995507

■ సుబ్రహ్మణ్యేశ్వర హోంకేర్ సర్వీసెస్ నందు ఇంటి పని,వంటపని,చిన్నపిల్లలని, బెడ్‌పేషంట్స్ చూసుకోవడానికి అనుభవం గల వర్కర్స్ కావలెను. భోజనం + మంచి జీతం. వీసా ఉన్న వర్కర్స్ కూడాకావలెను ✆ 8142234277, 8333829453

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కు CSO,క్లర్క్,క్యాషియర్,బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్ర: Job Loc : Guntur District. Cell: 8919613904.

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818892.

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో నర్సులు, ఆయాలు, బార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు మనుషులు కావలెను. జీతము 12000 - 15000 + ఉచిత వసతి + భోజనము. ఫోన్: 9347556162, 8309615249

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదపే ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు తెలిపే క్లెయిమ్‌ల ... సాక్షి యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.